# కర్నూలు | నంద్యాల
# వార్త

13 జూలై 2025 ఆదివారం పేజీలు 4


## ఆళ్లగడ్డ అభివృద్ధికి.. రూ.16 కోట్లతో పనులు



**ఆళ్లగడ్డ, జూలై 12, ప్రభాతవార్త:**
ఆళ్లగడ్డలో అన్ని చోట్ల రోడ్డు నిరా ్మణ పనులు జరుగుతున్నాయని ఇంకా రూ.16 కోట్లతో ఆళ్లగడ్డలో అభివృద్ధి పనులు చేస్తామని ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ తెలిపారు. శనివారం సుపరి పాలనతో తొలి అడుగు కార్య క్రమంలో భాగంగా ఆళ్లగడ్డ పట్టణంలోని గాయత్రినగరంలో డోర్ టు డోర్ తిరిగి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమంపై ప్రజలకు వివరించారు. ఈసందర ్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు మం త్రులందరు డోర్ టు డోర్ తిరుగుతూ మన రాష్ట్రం ఎంత అభివృద్ధి కాబోతుందో వివరిస్తున్నారన్నారు. రాష్ట్రమంతా ఒక పండుగ వాతావరణంలో చేసుకుంటు న్నారన్నారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఇచ్చిన మాట ప్రకారం హామిలను అమలుచేస్తున్నామని అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా పనులు చేస్తున్నామన్నారు. వైసీపీ నాయకుల్లా కళ్లబొల్లి మాటలు చెప్పమని మేం చేసే అభివృద్ధి చూసి ఓర్వలేక బురదజల్లే మాటలు మాట్లాడు తున్నారన్నారు. ఈదినం నంద్యాలలో ఐఏబి మీటింగ్‌లో రైతులందరు పాల్గొని వారి సమస్యలను డైరెక్టుగా అధికారులతో, ఎమ్మెల్యేలతో చర్చించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలందరికి అందుబాటులో ఉండే ప్రభుత్వమని ఆమె తెలిపారు.

# ఆ మార్కెట్ యార్డ్‌లో.. చైర్మన్ దోపిడీ..!

- రైతులన్నలకు చెందాల్సిన యూరియా.. పక్కదారి..!
- ఎమ్మార్పీ మించి అమ్మకాలు
- రైతులను నిలువునా దోపిడి
- తనిఖీలు నిల్..కలెక్షన్ ఫుల్..!

ఆయనో మార్కెట్ యార్డు చైర్మన్ .. రైతులకు అండగా నిలవాల్సిన అతనే రైతులకు దక్కాల్సిన యూరియా బస్తాలను మింగేస్తూ రైతన్నలకు తీరని ద్రోహం తలపెడుతున్నాడు.నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు అందించే భాద్యత విస్మరించి తానే వారికీ కీడు చేస్తున్నాడు. కంచే చేను మేసిన చందంగా వ్యవరిస్తున్నాడు. ఎరువుల కేంద్రాల నుంచి రైతుల కోసం వస్తున్న యూరియా బస్తాలను తన స్వంత దుకాణంకు తరలిస్తున్నారు. బ్లాక్ మార్కెట్ లో అధిక ధరలకు విక్రయించి అక్రమార్జన చేస్తున్నారు. రైతుల అవసరాలకు తోడ్పాడవలసిన వాడే నిలువు దోపిడికీ దిగారు . ఈ దోపిడీ నిలువరించాల్సిన స్థానిక ఎమ్మెల్యే చూసి చూడనట్లు వ్యాహరిస్తున్నాడు .దీంతో యార్డ్ చైర్మన్ దోపిడీ కీ అడ్డు అదుపు లేకుండా పోతుంది. రైతులకు తీరని అన్యాయం జరుగుతుంది. నియోజకవర్గంలో రైతులు యూరియా దొరక్క బ్లాక్ మార్కెట్ లో అధిక ధరలకు కొనుగోలు చేయాల్సివస్తుంది. దీంతో రైతులు ఆర్థికంగా నష్ట పోతున్నారు. కొద్దిరోజుల క్రితం దాదాపు వందల యూరియా బస్తాలు రైతులకు అందించకుండా తాను ఏర్పాటు చేసిన దుకాణంకు తరలించి అధిక ధరలకు విక్రయించి సోమ్ము చేసుకున్నట్లు నియోజకవర్గం మొత్తం కోడై కూస్తుంది.





**కర్నూలు, జులై 12, ప్రభాతవార్త ప్రతినిధి:**
కర్నూలు జిల్లాలో యూరియా పంపిణీ దారి తప్పుతోంది. రైతులకు అందాల్సి న యూరియా డీలర్ల ద్వారా నాయకుల ఇళ్లకు చేరుతోంది. పర్యవేక్షించాల్సి న వ్యవసాయశాఖ అధికారులు,నిఘా వర్గాలు పట్టించుకోవడం లేదు.వీరికి మామూళ్లు ముట్ట చెబుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. డీలర్లతో కొందరు అధికారుల లాలూచితో యూరియా పంపిణి పక్కదారి పడుతోందని ఆరోపణలు వస్తున్నాయి. రైతు భరోసా కేంద్రాలు, సొసైటీలు, డీసీఎంఎస్ కేంద్రాల ద్వారా రైతుల పేరుతో కొంత మంది రాజకీయ నాయకులు పెద్ద మొత్తంలో యూరియాను తీ సుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. ఈ పాపంలో భాగస్వామ్యం ఉన్నారు వారందరికీ వాటాలు ముట్టచెబుతున్నారు.ఇక్కడ జరుగుతున్న అక్రమాలపై జిల్లా వ్యవసాయశాఖ అధికారులకు ఫిర్యాదులు అందుతున్నాయి. దీంతో యూరియా నిల్వలను డీలర్లకు కేటాయించకుండా కేవలం ఆర్‌బీకేలు, సొసైటీలకే కేటాయించాలని రాష్ట్ర స్థాయి అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో డీలర్లు రూటు మార్చారు. రైతుల పేరుతో యూరియా తీసుకొని ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. రైతులను నిలువునా దోపిడి..!రైతు ప్రయోజనాలను సర్కార్ పూర్తిగా గాలికొదిలేసింది. కీలకమైన ఎరువుల విషయంలోనూ చేతులెత్తేసింది. రాయితీలు ఇవ్వడం అంటుంచి కనీసం ధరలకు అందుబాటులో ఉండేలా చూడటంలోనూ విఫలమైంది. దీంతో ఎరువుల బ్లాక్ మార్కెటింగ్ విచ్చలవిడిగా సాగుతోంది. ఆర్బికేల్లో అమ్మకాలు పడకేయడంతో ఎరువుల వ్యాపారులు ఇష్టారీతిగా ధరలు పెంచేసి రైతులకు అన్యాయం చేస్తున్నారు. దోపిడి చేస్తున్నారు. అన్నిరకాల ఎరువులకు డిమాండ్ ఉండడంతో రైతుల అవసరాన్ని బట్టి అధిక ధరకు ముక్కుపిండి వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొన్ని రకాల కాంప్లెక్స్ ఎరువులకైతే కంపెనీవాళ్లే భారీగా ధరలు పెంచారని చెబుతూ ఎమ్మార్పీ కన్నా ఎక్కువ వసూళ్లు చేయటం గమనార్హం. దీంతో ఎరువులను వాడలేక రైతులు ప్రత్యామ్నాయాలు వెతుకుంటున్నట్లు సమాచారం. ఈ పరిస్థితుల్లో మిగిలిన కాంప్లెక్స్ ఎరువులకు కూడ గిరాకీ పెరుగుతుండటంతో వ్యాపారులు సోమ్ము చేసుకుంటున్నారు. కట్టడి చేయాల్సి న వ్యవసాయశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు. చోద్యం చూస్తున్న అధికారులు..!నకిలీ విత్తనాలు అమ్మితే పిడియాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని, అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే లేసెన్సు లు రద్దు చేస్తామని ప్రభుత్వం హెచ్చరిస్తున్నా ఎరువుల వ్యాపారుల్లో ఎటువంటి మార్పులేదు. ఎమ్మిగనూరు ప్రాంతంలో ఐతే ఫర్టిలైజర్ దుకాణాల్లో సిండికేట్ దందా నడుస్తున్నట్లు సమాచారం. రైతులను నిలువు దోపిడి చేస్తున్నారు. ధర కూడ వారు చెప్పిన దానికే కొనుగోలు చేయాల్సి వస్తుంది.ఎమ్మార్పీ కంటే అధికంగా ఎందుకు అమ్ముతున్నారని ప్రశ్నిస్తే కొంటే కొను లేదంటే లేదు అంటూ దబాయిస్తున్నారని రైతులు వాపోతున్నారు. రైతు అన్ని దుకాణాలకు తిరిగినా అంతా ఒకే ధర ఉందని దీనికి కారణం వ్యాపారులు కలసి సిండికేట్ గా ఏర్పడటమే కారణమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు వందల సంఖ్యలో ఉన్న ఎరువులు, పురుగు మందు దుకాణా వ్యాపారులంతా కలసి రైతులను దోచుకుంటున్నారు. ఐన వ్యవసాయ శాఖ అధికారులు, విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేస్తున్న దాఖలాలు లేవు. వారికి అంతా తెలిసే ఈ దోపిడి జరుగుతుందనే ఆరోపణలు ఉన్నాయి. ఎరువుల ధరల రైతులు చుక్కలు చూస్తున్నారు. పంటలకు కీలక సమయం కావడంతో వ్యాపారుల ఇస్తారజ్యాంగ మారింది. కాంప్లెక్స్, డిఏపి రకం ఎరువులను ఎమ్మార్పీ కన్నా అధికంగా అమ్ముతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు.


• వివరాలు 2లో


### అధిక ధరకు కొనుగోలు చేస్తున్నాం..



**శ్రీనివాసులు రైతు గొల్లదొడ్డి..:** స్థానికంగా యూరియా అందుబాటులో లేకపో పడంతో ఎమ్మిగనూరు మండలానికి వెళ్లి బస్తా రూ.400ల చొప్పున కొనుగోలు చేస్తున్నాం. ఇటీవల వర్షం కురిసింది. ప్రస్తుతం వంటలకు యూరియా వేయాల్సి ఉంది. ఈ తరుణంలో యూరియా ఎంతో అవసరం. రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని వ్యాపారులు ఇష్టారీతిగా ధరలు పెంచేసి రైతుల నుంచి దోపిడీ చేస్తున్నారు. అధికారులు స్పందించి అధిక ధరలకు అడ్డుకట్ట వేయాలి.

### అధికారులదే బాధ్యత..



**పంపన్న గౌడ్.. రైతు సంఘం జిల్లా కార్యదర్శి :** ప్రజాప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వల్లే రైతులు ప్రస్తుత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సంవత్స రం వర్షాలు సక్రమంగా కురుస్తున్నాయి. రైతులకు ఎరువులు, యూరియా అవసరం. తగినన్ని ఎరువులు సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. యరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలో నిల్చుంటున్నారు. ఎరువుల బస్తాలపై డీలర్లు, వ్యాపారులు అధికంగా వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు చైర్మన్ రైతులకు దక్కాల్సి న ఎరువులు పక్కదారి పట్టించి సోమ్ము చేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీనికి మండల వ్యవసాయాధికారులు బాధ్యత వహించాలి. ఆ ఎరువులు ఏ విధంగా పక్కదారి పట్టాయో తేల్చాలి. అక్రమాలకు పాల్పడిన మార్కెట్ యార్డు చైర్మన్ పై ప్రజాప్రతినిధి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.

## మహిళలను వేదించడమే.. టార్గెట్..!?

: నల్లమల అభయారణ్యంలో ఇన్‌చార్జీల పాలన ఇంకెనాళ్లు
: కొందరి మహిళలను టార్గెట్ చేసి విధి నిర్వహణలో ఇబ్బందులు
: చార్జీషీట్ మెమోల పేరుతో బెదిరింపులు
: ఆ రేంజర్‌పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా
: అధికారుల మంతా ఒక్కటే.. మేము చేప్పేదే చట్టం..!

మగవాళ్లతో సమానంగా విధి నిర్వహనలో ఉంటూ.. ఉన్నత చదువులు చదివి పచ్చదనం పర్యావరణం వన్యప్రానుల సంరక్షణ చేయాలనే లక్ష్యంతో మహిళలు పోటీ ప్రపంచంలో మగవాళ్లతో సమానంగా అటవీశాఖలో 24గంటలు విధులు నిర్వహించడం జరుగుతుంది. సమాజంలో మహిళలను గౌరవించాలని.. ఎంతో గొప్పగా ఉన్నతాధికారులు ఉపన్యాసాలు ఇవ్వడం అందరం చూసి ఉంటాం.. కేవలం గొప్పలకోసమే చేప్పే అధికారులు చివరకు మహిళలను వేదించడమే.. టార్గెట్‌గా పెట్టుకున్న అటవీశాఖలో ఆ రేంజర్‌పై చర్యలు తీసుకోవాలని పలువురు మహిళలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఆత్మకూరు, జూలై12, ప్రభాతవార్త:**
రాత్రిపగలు తేడా లేకుండా విధి నిర్వహణలో ఉంటూ యూనిఫామ్ సర్వీసులో ఉన్న ప్రతి మహిళ ఉదో ్యగి బాధ్యతతో తమ కర్తవ్యాని ముందుకు తీసుకెళ్లి అటవీశాఖలో వన్యప్రానుల సంరక్షణ, అటవీ సంపద కోసం విధి నిర్వహణలో ముందుండి స్మగ్లరులతో ఎదురు దాడి జరిగిన భయపడకుండా వాటిని ఎదుర్కొనే మహిళ ఉద్యోగులు తమ విది నిర్వహణలో బాగంగా అటవీశాఖలో విధులు నిర్వహించడం జరుగుతుంది. ఓ రేంజర్ ఓ మహిళను 24గంటలు విధులో ఉన్న యూనిఫామ్‌లో ఉండాలనే ఆకాంక్షలు విధించారు. కనీసం ఆమెకు స్వేచ్ఛ జీవితం కూడా ఇవ్వడం లేదు. అటవీ శాఖలో మహిళలు నలుగుతున్న విషయాని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన చూసిచూడన్నట్లు వ్యవహరించడం ఇదే మొదటిసారి. ఆ రేంజర్ విధి నిర్వహణలో ఉంటూ అందరిని బెదరింపులకు గురి చేసి క్రింది స్థాయి సిబ్బందిని విధుల నుంచి తొలగించే అధికారిగా ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్‌లో పేరుమోసిన రేంజర్‌గా గుర్తింపు వచ్చింది. ఈ రేంజర్ చేసే అతి ఉత్స హానికి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం ఈ రేంజర్ తనకు ఉన్న సమస్యలతో విధి నిర్వహణలో ఉన్న తోటి మహిళ ఉదో ్యగులను టార్గెట్ చేసి ఎప్పుడు బెదరింపులతోనే ఉదో ్యగం చేయడం జరుగుతుంది. ఈ విషయంపై ఎవరైన ఈ రేంజర్‌ను ప్రశ్నిస్తే ఉన్నతాధికారులకు తప్పుడు నివేదికలు అందించడమే ఆ రేంజర్ నైజం. ఉన్నదిఉన్నట్లు మాట్లాడితే అతనికి నచ్చదు కల్పితాలు చెప్పి చేస్తేనే ఆ రేంజర్‌కు నచ్చుతుంది. తన సొంత సమస్యలపైనే అటవీశాఖలో విధులు నిర్వహించి మహిళలపై ఆ రేంజర్ ప్రతాపం చూపిస్తున్నారు. ముందు ఆ మహిళలను మాట్లాడే టప్పుడు తన విధి నిర్వహణ ఎలా ఉందో గమనించుకోవాలి. 24గంటలు విధులో ఉంటూ యూనిపామ్ సర్వీసు చేయాల్సి న ఆ రేంజర్ తన పేరును గ్రీన్‌బోర్డులో యూనిపామ్‌పై ఉంచుకోవాల్సి ఆ రేంజర్ బ్లాక్‌బోర్డులో యూనిపామ్‌లో ఏర్పాటు చేసుకున్నారు. అటవీశాఖ అంటే గ్రీన్‌కలరును అధికంగా వాడే అధికారులు ఒకరిపై డ్రసు సర్వీసు గురించి చేప్పే ముందు తాను ఎలా ఉన్న విషయం మరిచి పోయారు ఏమో.. ఏదిఏమైనప్పటికి అటవీశాఖలో విధులు నిర్వహించే మహిళ ఉద్యోగులకు అడుగడుగున రేంజర్ పెట్టే ఇబ్బందులకు అనిచివేతకు గురి అవుతున్నారు.

**నల్లమల పెద్దపులుల అభయారణ్యంలో ఇంచార్జీ రేంజర్ల పరిపాలన ఇంకెనాళ్లు...**
ఏ క్షణమైన పెద్దపులికి పోంచిఉన్న ప్రమాదంగా మారిన నల్లమల అటవీ ప్రాంతంలో సిబ్బంది కొరత అధికంగా ఉండడంతో పెద్దపులుల సంరక్షణ గాలిలో దీపంల మారిందని చెప్పవచ్చు. ఒకవైపు వేటగాళ్లు ఉచ్చులు, మరో వైపు సుగరుల అనేషణ


• వివరాలు 2లో


## ఒక్క హామినైనా అమలుచేశారా : మాజీ ఎమ్మెల్యే శిల్పా

- బాబు ష్యూరిటి మోసం గ్యారంటీ పోస్టర్ అవిష్కరణ
- బాబుది అంకెలగారడి ప్రభుత్వం



**వెలుగోడు, జూలై 12, ప్రభాతవార్త:**
ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు ఇచ్చిన 143 హామిల్లో ఒక్కటైనా అమలు చేశారా అని శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి చంద్రబాబు నాయుడును ప్రశ్నించారు. శనివారం వెలుగోడు వైసీపీ కార్యాలయంలో మండలస్థాయి నాయకులు కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర ్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి మాటా ్లడుతూ చంద్రబాబు నాయుడు అంకెలగారడితో అధికారంలోకి వచ్చి అంకెలగారడితో రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతూ పాలన కొనసాగిస్తున్నార న్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడు లేనివిధంగా రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీల నాయకులపై కార్యకర్తలపై దౌర్జన్యాలకు పాల్పడుతూ వారిపై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గం అన్నారు. జగన్‌లో పాలనలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. అందుకునిదర్శనం గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సబ్‌సెంటర్‌లు నాడు నేడు కింద పాఠశాలల అధునీకరణ కార్పొరేట్ స్థాయి ప్రభుత్వ వైద్యశాలలే అన్నారు. కూటమి ఎమ్మెల్యేలు ప్రజా సంక్షేమాని ్న రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోకుండా అక్రమ సంపాదనకు సమయం కేటాయిస్తున్నారన్నారు. అనంతరం బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ పోస్టర్‌లను నియోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలతో కలిసి అవిష్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ కో అప్షన్ మెంబర్ ఇలియాస్ ఖాన్, ఎంపీపీ లాలం రమేష్, సర్పంచ్ వేల్పుల జయపాల్, మండల పార్టీ అధ్యక్షులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకులు దేశం తిరుపంరెడ్డి, మాజీ సర్పంచ్ నాగేశ్వర్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వంగాల వెంకటరామిరెడ్డి, వంగాల నాగేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చికెన్ బాబు, సర్పంచ్ బ్రహ్మనందరెడ్డి, వైసీపీ రాష్ట్ర నాయకులు బోగోలు శివశంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

## ఇరిగేషన్ ప్రాజెక్టులపై.. అధికారులు దృష్టి పెట్టండి

: సాగునీటి జలాల వినియోగంపై అధికారులు ముందుండాలి
: జిల్లా నీటిపారుదల సలహామండలి సమావేశంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి
: విఆర్ఎస్పీ ప్రాజెక్టు, సిద్దాపురం లిఫ్టుఇరిగేషన్, చెరువుల అభివృద్దికి కృషి




**ఆత్మకూరు, జూలై12, ప్రభాతవార్త:**
శ్రీశైలం నియోజకవర్గంలో ఇరిగేషన్ ప్రాజెక్టులపై అధికారులు దృష్టి పెట్టి రైతన్నలకు సాగునీరు పుష్కలంగా అందించే విదంగా అధికార యంత్రాంగం కృషి చేయాలని శ్రీశైలం నియోజక వర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సాగునీటి జలాల వినియోగంపై జిల్లా కలెక్టర్ రాజాకుమారి గనియా, రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరుక్, బిసి జనార్ధన్‌రెడ్డితో పాటు అసెంబ్లీ స్థానాల ఎంఎల్ఏ లు పాల్గొన్నడం జరిగింది. జిల్లా కేంద్రంలో నీటి పారుదల సలహామండలి సమీక్ష సమవేశంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో పలు విషయాలను మాట్లాడారు.. శ్రీశైలం నియోజకవర్గంలో సిద్దాపురం లిఫ్టుఇరిగేషన్, విఆర్ఎస్పీ ప్రాజెక్టు అభివృద్ధి చేసి రైతన్నలకు రెండె కారుల పంటలకు సాగునీరు అందించాలనే తమ ఆశయమని అన్నారు. శ్రీశైలంలో మైనర్ ఇరిగేషన్ శాఖ క్రింద ఉన్న చెరువులు, ప్రాజెక్టులను అన్ని విదాలుగా అధికార యంత్రాంగం అబివృద్దికి సహకరించాలని సూచించారు. నీటి సమస్య ఎద్దడి తలెత్తకుండా ఖరీఫ్ రబిసాగులో రైతన్నలకు సాగునీరు అందించి పంటకాల్వాలు, చెరువులు ఆయాకట్లు అన్నింటిని అభివృద్ధి చేసి సాగునీరు, త్రాగునీరు అందించాలనే ఆశయంతో ముందుకు వెళ్తాన్నామన్నారు.

## గోడ కూలి.. బాలుడు మృతి



**నంద్యాల, జూలై 11, ప్రభాతవార్తప్రతినిధి:**
నంద్యాల జిల్లా తొడ్చుడు గ్రామంలో గోడ కూలి 6సంవత్స రాల బాలుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది, వివరాలలోకి వెళ్లితే కోవెలకుంట్ల మండలం పెద్దకొపెర్ల గ్రామానికి చెందిన మహమ్మద్ అరేబ్(6) సంవత్స రాలు తమ తాతగారి ఊరు అయిన తొడర్చుడ గ్రామానికి రావడము జరిగింది. అయితే శనివారము అపుకోకుండా తాత గారికి చెందిన మట్టి మిద్దె గొడ కూలడముతో అక్కడో ఉన్న మహమ్మద్ అరేబ్ (6) గోడ కింద పడటము జరిగింది. దీనితో బాలుడిని హుటా హుటిన నంద్యాల అసుపత్రికి తరలించడము జరిగింది. అయితే అప్పటికే అబాలుడు మృతి చెందినట్లు డాక్టర్లు దృవీకరించారు. దీనితో తల్లిదండ్రులు కన్నీకు మున్నీరు అయ్యారు.

## శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జునస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి

**వెల్దుర్తి, జులై12, ప్రభాతవార్త :**
శ్రీశైల భ్రమరాంబిక శ్రీ మల్లికార్జునస్వామిని శనివారం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. స్వామి, అమ్మవార్లకు ఆమె ప్రత్యేక పూజలు చేశారు. రైతన్నల కుటుంబాలు పాడిపంటలతో కళకళలాడేలా సకాలంలో వర్షాలు కురిపించయ్యా శ్రీశైలవాస దేవా అని ఆమె ఆ స్వామిని వేడుకున్నామన్నారు. అనంతరం ఆమెకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు బూర్గల సర్పంచ్ భువనేశ్వరమ్మ, కంగాటి వంశీధర్‌రెడ్డి, కంగాటి రాంమోహన్‌రెడ్డి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## తుంగభద్ర నదిలో.. భక్తుల గల్లంతు..!

- గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు
- భక్తులు నదిలో స్నానం చేసేందుకు వెళ్లకుండా బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు



**మంత్రాలయం, జూలై12, ప్రభాతవార్త;**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంలోని తుంగభద్ర నదిలో ముగ్గురు యువ భక్తులు గల్లంతైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కర్ణాటక రాష్ట్రం హాసన్‌కు చెందిన రంగనాథ్, హేమంత్, దర్శన్, నారాయణ, సచిన్, అజిత్, ప్రమోద్ స్నేహితులు. వారు మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనానికి శనివారం వచ్చారు. స్నేహితులతో కలిసి తుంగభద్ర నదిలో స్నానం చేసేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు సచిన్, ప్రమోద్, అజిత్ అనే యువ భక్తులు గల్లంత య్యారు. సమాచారం తెలుసుకున్న మంత్రాలయం ఎస్ఐ శివాంజల్, మఠం మేనేజర్ ఎస్.కె.శ్రీనివాస రావు, సర్పంచ్ భీమయ్య సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం నదిలో స్నానానికి ఎవరూ వెళ్లకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.









# బీసీ కార్పొరేషన్ రుణాలు ఎప్పుడో..

**- బీసీ కార్పొరేషన్ రుణాల కోసం నిరుద్యోగుల ఎదురుచూపులు**
**- మూడు నెలలైనా లబ్ధిదారులకు అందని రుణాలు**


(ఫైల్)

**హాలహర్వి, జూలై12, ప్రభాతవార్త;**
నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తామని ప్రకటించింది. దీంతో నిరుద్యోగ యువతీ, యువకులు గత ఫిబ్రవరి నెలలో రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. అయితే ఇంతవరకు రుణాలు మంజూరు కాలేదు. రుణాల కోసం నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారు.
హాలహర్వి మండలంలోని 15 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మండలంలోని ఇండియన్ బ్యాంకు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు తదితర బ్యాంకులకు మండలంలోని దాదాపు 50 యూనిట్లు ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేసింది. సబ్సిడీ బీసీ రుణణల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించింది. ప్రభుత్వం షెడ్యూల్ ప్రకారం మండలంలో దాదాపు 900 మంది నిరుద్యోగ యువత యువకులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు అధికారులు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయా శాఖల బ్యాంకు అధికారులు, జిల్లా బీసీ కార్పొరేషన్ అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో 42 మంది అభ్యర్థును ఎంపిక చేసి రుణాలు మంజూరు కోసం ఆయా శాఖల బ్యాంకు అధికారులకు సిఫారసు పంపించారు. బీసీ రుణాల కోసం ఎంపికైన లబ్ధిదారులకు ప్రభుత్వం సబ్సిడీ అమౌంట్ 50 శాతం ఇస్తుంది. అయితే రుణణల కోసం ఎంపికైన లబ్ధిదారులకు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ అమౌంట్ లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయలేదు. రుణాల కోసం దరఖాస్తులు చేసుని మూడు నెలలవుతున్నా రుణాలు మంజూరు కాలేదని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు కోసం ఎంపికైన లబ్ధిదారులకు ప్రభుత్వం సబ్సిడీ అమౌంట్ 50 శాతం ఖాతాలో జమ చేస్తే తప్పా రుణాలు ఇవ్వమని బ్యాంకు అధికారులు తెగేసి చెబుతున్నారు. దీంతో ఏమి చేయాలో తెలియక లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు.

**- పలుకుబడి న్న వారికే రుణాలు**
ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పిచాలన్న లక్ష్యంతో బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేసింది. అయితే బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు మంజూరు విషయంలో మండలంలోని రాజకీయ పలుకుబడి ఉన్న వారినే రుణాల మంజూరు కోసం ఎంపిక చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిజమైన లబ్ధిదారులకు కాకుండా రాజకీయ నాయకులు అధికారులపై ఒత్తిడి చేసి తాము చెప్పిన వారినే బీసీ కార్పొరేషన్ రుణాలకు ఎంపిక చేయాలని ఆదేశించారు. నాయకుల ఒత్తిడి భరించలేక అధికారులు రాజకీయ పలుకుబడి ఉన్న వారినే రుణాల మంజూరుకు ఎంపిక చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అన్ని అర్హతలు ఉండి తమకు రుణాలు మంజూరు చేయలేదని అర్హులైన లబ్ధిదారులు వాపోతున్నారు.

**- బ్యాంకులో దళారుల వ్యవస్థ**
ప్రభుత్వం మంజూరు చేసిన బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు మంజూరు విషయంలో బ్యాంకులో కూడా దళారుల వ్యవస్థ జోరుగా సాగుతోంది. బీసీ కార్పొరేషన్ రుణాల కోసం ఎంపికైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలంటే బ్యాంకు అధికారులకు పరిచయాలు ఉన్న కొంతమంది దళారులు లబ్ధిదారులతో డీల్ మాట్లాడుతున్నట్లు సమాచారం. బ్యాంకు మేనేజర్ నాకు బాగా తెలుసు నేను చెబితేనే మేనేజర్ రుణణలు ఇస్తారు. నీకు రుణం ఇప్పిస్తా.. మాకు ఎంత ఇస్తావని బహిరంగంగానే లబ్ధిదారులతో డీల్ మాట్లాడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మాకు కమీషన్ ఇవ్వకుంటే నీకు లోన్ ఇవ్వకుండా చేస్తామని దళారులు లబ్ధిదారులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా బ్యాంకు అధికారులు దళారుల జోక్యం, రాజకీయ నాయకుల ఒత్తిడికి తలొగ్గకుండా నిజమైన లబ్ధిదారులకు రుణణలు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

**- అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయాలి**



బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు మంజూరు విషయంలో బ్యాంకు అధికారులు, మండలస్థాయి అధికారులు రాజకీయ నాయకులకు, దళారుల మాటలు వినకుండా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి. నిరుద్యోగ యువతీ, యువకులకు స్వయం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేసింది. రాజకీయ నాయకుల ఒత్తిడికి తలొగ్గకుండా అర్హులైన వారికే రుణాలు ఇవ్వాలి.

**అర్హులైన వారికే రుణాలు అందేలా చర్యలు–**
**వరలక్ష్మి, ఎంపీడీఓ,**



హాలహర్వి మండలానికి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు 50 యూనిట్లు మంజూరు చేయడం జరిగింది. రుణాల కోసం మండలంలో దాదాపు 900 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఇంటర్వ్యూలు నిర్వహించి రుణాల మంజూరు కోసం బ్యాంకు అధికారులకు జాబితాను పంపించాం. అర్హులైన లబ్ధిదారులకు రుణాలు అందేలా చర్యలు తీసుకుంటాం.

# రోడ్డు ప్రమాదంలో కూలిన విద్యుత్ స్తంభం

**- వ్యక్తికి తీవ్ర గాయాలు - రెండు బైకులు ధ్వంసం**

**మంత్రాలయం, జూలై12, ప్రభాతవార్త;**





మంత్రాలయం మండలం మాధవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని సుంకేశ్వరి గ్రామంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యుత్ స్తంభం ధ్వంసం కాగా ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. రెండు బైకులు కూడా ధ్వంసమయ్యాయి. వివరాల మేరకు... కర్ణాటక రాష్ట్రం దావణగెరె పట్టణానికి చెందిన ఓ వ్యక్తి కారులో మంత్రాలయంకు వస్తుండగా అధిక వేగతంలో వస్తూ గ్రామ సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టాడు. అలాగే గ్రామానికి చెందిన బోయ రాముడిని ఢీకొట్టడంతో రాముడికి కాలు విరిగి తీవ్ర గాయాలపాలయ్యాడు. గాయపడిన వ్యక్తిని మెరుగైన వైద్యం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో రెండు బైకులు కూడా ధ్వంసమయా య్యయి. సమాచారం తెలుసుకున్న మాధవరం పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మాధవరం పోలీసులు తెలిపారు.

# ఆలూరు వి హెచ్ పి నూతన కార్యవర్గం ఎన్నిక

**ఆలూరు రూరల్ , జూలై12, ప్రభాతవార్త;**



హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి హిందువు కృషి చేయాలని ఆదోని వి హెచ్ పి అధ్యక్షులు అర్థగేరి బసవన గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం ఆలూరు పట్టణం లోని బెళ్ళిగుండు ఆంజనేయస్వామి దేవాలయంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆలూరు ప్రఖండ నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఆలూరు ప్రఖండ గౌరవ అధ్యక్షులు గా శ్రీనివాస రెడ్డి ఆలూరు మండల అధ్యక్షులు గా శంభులింగ స్వామి, ఉపాధ్యక్షులుగా పురుషోత్తమ్, నాగేష్, కార్యదర్శి: హనుమంతు సహ య కార్యదర్శిగా కేశవ. కోశాధికారిగా మేకల ఈరన్న సత్సంగ ప్రముఖ్ గా రామదాసు, అర్చక పురోహిత సంపర్క్ ప్రముఖ్ గా పవన్ కుమార్, సేవా ప్రముఖ్ గా తిమ్మయ్య. గోరక్షా ప్రముఖ్ గా రవి కుమార్. విశేష సంపర్క్ ప్రముఖ్ గా వెంకటేష్ భజరంగ్ దళ్ సంయోజక్ గా రమేష్, భజరంగ్ దళ్ సహ సంయోజక్ గా మల్లికార్జు నవిద్యార్థి ప్రముఖ్ గా అర్జున్. సాప్తాహిక్ ప్రముఖ్ గా శ్రీనివాసుల ను ఏకగ్రీవంగా ఎన్ను న్నారు. కార్యక్రమంలో ఆదోని జిల్లా కోశాధికారి పంపాపతి, ఆదోని నగర అధ్యక్షులు ఈరన్న , జిల్లా కార్యదర్శి హనుమంత రెడ్డి, జిల్లా ప్రచార ప్రసార ప్రముఖ్ కొసిరెడ్డి ఉపేంద్ర రెడ్డి, జిల్లా విశేష సంపర్క్ ప్రముఖ్ మల్లికార్జున రెడ్డి, జిల్లా సంఘటన కార్యదర్శి ఆకుల భీమేష్, జిల్లా సత్సంగ ప్రముఖ్ మేకల నల్లన్న, ధర్మ ప్రసార ప్రముఖ్ సీతారాముడు, మందిర ఏవం అర్చక పురోహిత సంపర్క్ ప్రముఖ్ కుబేర్ పాల్గొన్నారు..

# ఆ మార్కెట్ యార్డ్‌లో.. చైర్మన్ దోపిడీ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** యూరియా తరలింపు లో పెద్దల హస్తం.రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. ప్రధానంగా పత్తి పంట ఎదుగుదలకు యూరియా అవసరం. గతం లో ప్రభుత్వం ఎరువుల డీలర్ల డిమాండ్ మేరకు యూరియాను సరఫరా చేసేది. స్థానిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా యూరియా సరఫరా చేస్తే సహకార సంఘాల ఆర్థిక పరిస్థితి బాగుంటుందని ప్రభుత్వం 80 శాతం యూరియా సరఫరా ను సహకార సంఘాల ద్వారా చేస్తూవుంది. సహకార సంఘాలలో రాజకీయ పార్టీల ప్రభావం వుంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. పార్టీల పెద్దలు, కింద నాయకులు, పెద్ద రైతుల పెత్తనంతో యూరియా సాధారణ రైతులకు అందడం లేదు. కర్నూలు జిల్లా వ్యవసాయ సహకార సంస్థ సకాలంలో యూరియాను సరఫరా చేయలేకపోతుందని రైతులు వాపోతున్నారు. నిజానికి యూరియా కొరత రాష్ట్రం లో లేదు. యూరియా సరఫరా లో రాష్ట్ర మార్క్ ఫెడ్ నుండి జిల్లా సహకార సంస్థల వైఫల్యం కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల్పించుకొని సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో అక్కడి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యూరియా అక్రమ నిల్వలు చేశాడని పత్రికలు, సోషియల్ మీడియాలో వైరల్ కావడం గమర్హం. ఐన స్థానిక ఎమ్మెల్యే స్పందించక పోవటం విమర్శలకు దారితీ స్తోంది.సామాజిక న్యాయంలో భాగంగా కమిటీ చైర్మన్ గ పదవి చెప్పట్టిన అతనే రైతులకు అన్యాయం చేస్తున్నాడని వారు వాపోవుచున్నారు. యూరియా అక్రమాల్లో పెద్దల హస్తం ఉందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ అక్రమాల పై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. అలాగే సహకార సంఘాల వైఫల్యాల పై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మహిళలను వేదించడమే.. టార్గెట్..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** పెద్దపులుల అభయారణ్యంలో పర్యవేక్షణ చేయాల్సిన అటవీ క్షేత్ర స్థాయి అధికారుల పరిపాలన ఇంచార్జీ రేంజరుల పాలన కొనసాగడం ఇంకెన్నాళ్లు అంటూ వన్యప్రాని పర్యావరణ ప్రేమికులు వాపోతున్నారు. ఇటివలే కాలంలో నల్లమల అభయారణ్యంలోని శ్రీశైలం – నాగార్జున సాగర్ టైగర్ రిజర్వు పరిధిలో పెద్దపులులు వరుసుగా మృతుఘోష పడుతునేఉన్నాయి. గత నెల 28వతేదిన టి32అనె పెద్దపులి మెడకు ఉచ్చు పడి దాదాపు కొన్ని రోజుల పాటు అడవిలోనే తిరిగింది. అది గమనించిన అధికారులు తిరుపతి జూపార్కుకు తరలించారు. విధి నిర్వహనలో అటవీశాఖలో సిబ్బంది కొరత ఉండడంతో వన్యప్రానులకు ఎప్పుడైన ఏ ప్రమాదం అయిన పోంచి ఉంది. వీటిన్నంటికి ఎదుర్కొంటూ మహిళలు తమకు ఇచ్చిన విది నిర్వహణ చేసుకుంటూ ముందుకు వెళ్తున్న విషయాని సపోర్టు చేయాల్సి న ఆ రేంజర్ మహిళ ఉద్యోగులను టార్గెట్ చేస్తున్న తీరుపై మహిళలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తప్పు చేసిన ఆ రేంజర్‌పై చర్యలు తీసుకుంటారా లేక మేము ఏమి చేసిన మాదే అధికారం అంటూ ముందుకు వెళ్తారా అనే విషయాని వేచి చూద్దాం.
అటవీశాఖలో మహిళ ఉదో్యగులను చార్జీషీట్ మెమోల పేరుతో బెదిరింపులు... అటవీశాఖలో విధులు నిర్వహిస్తున్న మహిళ ఉదో్యగులను చార్జీషీట్ మెమోల పేరుతో ఆరేంజర్ బెదరింపులకు గురి చేస్తున్న సంఘటన ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలో చోటు చేసుకుంది. ఓ మహిళ ఉద్యోగి సంబందించిన పరిధిలో ఓ పెద్దపులి మృతి చెందిన సంఘటనపై ఉన్నతాధికారులు చార్జీషీట్ మెమోలు జారీ చేసి చేతులు దులుపుకున్నారు. కేవలం ఆ మహిళలను ఒకేదానే టార్గెట్ చేసి అధికారులు బెదరింపులకు గురి చేశారు. అయితే ఆ కేసు విషయం మరిచిపోయిన అధికారులు మళ్లీ ఇంచార్జీ రేంజర్‌గా బాధ్యతలు చేపట్టి అటవీశాఖలో మహిళ ఉద్యోగులను చార్జీ షీట్ మెమోలతో ఆ రేంజర్ బెదరింపులకు పాల్పడుతున్నట్లు సమాచారం. ప్రకృతి వైపలాల్యతో అడవిలో పెద్దపులులు వన్య మృగాలు మృత్యుఘోష పడుతునే ఉంటాయి. వాటిని అలుసుగా తీసుకోని మహిళలను టార్గెట్ చేస్తూ అన్ని విదాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పెద్దపులు అభయారణ్యంలో పెద్దపులులు, వన్య కృురమృగాల మద్యలో ప్రాణాలు సహితం లెక్కచేయకుండా మహిళలు ఉద్యోగులు విదులు నిర్వహిస్తుంటే ఆ రేంజర్ టార్గెట్ చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు విశ్వసనీయమైన సమాచారం.

# వ్యవసాయ విద్యుత్ సరఫరా సమయాల్లో మార్పులు

**మంత్రాలయం, జూలై12, ప్రభాతవార్త;**
ఈనెల 12వ తేదీ నుంచి 17వ తేదీ వరకు మంత్రాలయం మండలంలో రైతులకు ఇస్తున్న 9 గంటల విద్యుత్ పగటి వేళ సమయాల్లో మార్పులు చేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ గోవిందు తెలిపారు. శనివారం ఆయన మంత్రాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 220కేవీ ఏపీ కార్బైడ్ నుంచి 132 కేవీ విద్యుత్ ఫీడర్‌లో మరమ్మతుల దృష్ట్యా వ్యవసాయానికి విద్యుత్ సరఫరా వేళల్లో మార్పులు చేస్తున్నామని, ఈ విషయాన్ని మండల రైతులు గమనించి సహకరించాలని తెలిపారు. మంత్రాలయం మండల ప్రజలు గమనించి సహకరించాలని ఏఈ గోవిందు తెలిపారు.

# సిపిఐ ఆలూరు మండల కార్యదర్శిగా రామాంజినేయులు

**ఆలూరు రూరల్, జూలై12, ప్రభాతవార్త ;**



సిపిఐ ఆలూరు మండల కార్యదర్శిగా రెండవ సారి రామాంజినేయులు ఎన్నికైనట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య శనివారం తెలిపారు. ఆలూరు తాలూకా 12.వ సిపిఐ మహాసభలో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆద్వర్యం లో ఎన్నుకున్నట్లు తెలిపారు.సహాయ కార్యదర్శిగా ఎస్.ఎస్. భాష తో పాటు మరో 15 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గా ఎన్నిన చేసిన రాష్ట్ర,జిల్లా, మండలం స్థాయి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. .రెండవ సారి మండల కార్యదర్శి గా రామాంజినేయులు ఎన్నిక కావడం పట్ల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. భూపేష్ ఏ ఐ టి యు సి కార్యదర్శి వి. రంగన్న సిద్దేశ్వర కాలనీ శాఖ కార్యదర్శి సిద్ది లింగ మండల కమిటీ సభ్యులు రాజు శివప్ప హర్షం వ్యక్తం చేశారు. ఆలూరు మండలంలో నెలకొన్న సమస్యల పట్ల స్పందిస్తూ సిపిఐ అనుబంధ సంఘాలు ప్రజా పోరాటాలలో ముందుంటమని మండల కార్యదర్శి రామాంజనేయులు తెలిపారు.

# హజ్ యాత్రకు దరఖాస్తు చేసుకోండి..

**: రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్..**

**కర్నూల్ హాస్పిటల్, జూలై 12, ప్రభాతవార్త :**



హజ్ యాత్ర2026కు వెళ్లాలనుకునే వారు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ ఒక ప్రకటనలో కోరారు. ఆసక్తిగల వారి పాస్‌పోర్ట్ 2026 డిసెంబర్ 31వరకు చెల్లుబాటు అవ్వాల్సి ఉంటుందన్నారు. యాత్రికులందరూ విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రంను తమ మొదటి ప్రాధాన్యతగా ఎంచుకోవాలని తెలిపారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి హజ్ యాత్రకు వెళ్లే ప్రతి యాత్రికునికి కూటమి ప్రభుత్వం రూ.1లక్ష ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఆసక్తిగల యాత్రికులు రాష్ట్రానికి కేటాయించిన పూర్తి కోటాను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండాలి




**ఆళ్లగడ్డ, జూలై 12, ప్రభాతవార్తః**
ప్రతిఒక్కరు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండాలని సిరివెళ్ళ సిఐ దస్తగిరి బాబు ఆళ్లగడ్డ రూరల్ ఎస్ఐ వరప్రసాద్‌లు తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ అదేశాల మేరకు ఆళ్లగడ్డ డిఎస్పీ కె ప్రమోద్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ సబ్ డివిజన్‌పరిదిలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సిరివెళ్ళ సిఐ దస్తగిరి బాబు హైవేపై ప్రయాణించే వాహనదారులకు హెల్మెంట్ ధరించడం యొక్క అవసరం, అలాగే ప్రయాణ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలి ్పంచారు. అలాగే ఆళ్లగడ్డ రూరల్ ఎస్ఐ వరప్రసాద్ అహోబిలం బైపాస్ వద్ద ప్రయాణికులకు హెల్మెంట్ అవసరం రోడ్డు భద్రత నియమాలపై సూచలను ఇచ్చారు. ఈసందర ్భంగావారు ప్రజలకు ట్రాఫిక్ నియమాలు మోటార్ వెహికల్స్ చట్టంపై అలాగే ప్రయాణ సమయంలో పాటించాల్సిన భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. అధిక ప్రయాణికులతో నడిపి ఆటోలకు ప్రత్యేక హెచ్చరికలు జారీచేశారు.

# ప్రదీప్ రెడ్డిని కలిసిన మండల నాయకులు..!

**: పార్టీ బలోపేతాని కృషి చేస్తాం**



**పెదకడబూరు , జూలై 12 ,ప్రభాతవార్త :**
పెద్దకడబూరు మండలం ఎస్సీ సెల్ నాయకులు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తనయుడు వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డిని శనివారం ఆయన నివాసంలో కలిశారు శాలువా పూలమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు ఇటీవల వైసిపి పార్టీ మండల అనుబంధ కమిటీలకు అధ్యక్షులు ను నియమించింది వైసిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన బొగ్గుల అర్లప్ప ను నియమించారు తనపై నమ్మకం ఉంచి పదవి అప్పజెప్పిన జగన్ మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డికి మండల నాయకులు పురుషోత్తం రెడ్డి రామ్మోహన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం తెలిపారు వైసిపి బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జె ముక్కలన్నీ ప్రసాద్ జంబన్న యువరాజ్ లోకయ్య సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్థంబాలు ఎత్తుతుండగా వ్యక్తికి గాయాలు

**రుద్రవరం, జూలై 12, ప్రభాతవార్తః**
మండలంలోని పెద్ద కంబలూరు మెట్ట సమీపంలో విద్యుత్ స్థంబాలు ఎక్కుతుండగా మిషన్ తగులుకొని ఒక వ్యక్తికి తీవ్రంగా గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళ్లితే పెద్దకంబలూరు మెట్ట సమీపంలో విద్యుత్ స్థంబాలు ఎత్తుతుండగా శిరివెళ్ల మండలం గోవిందపల్లె గ్రామానికి చెందిన రంగన్న అనే వ్యక్తికి స్థంబాలు ఎత్తే మిషన్ తగులుకుని తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. దీంతో అక్కడే పనిచేస్తున్న సిబ్బంది ఆతన్ని వెంటనే రుద్రవరం 108 వాహనం ద్వారాచికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారన్నారు.

# ధనమా దైవమా లక్షల్లో ఆదాయం ఉన్నా నైవేద్యం సున్నా..

**రుద్రవరం, జూలై 11, ప్రభాతవార్తః**
ప్రాచీన రోజుల్లో గ్రామ పెద్దలు ప్రజల్లో భక్తి భావాలను నింపేందుకు గ్రామాల్లో దేవుని ఆలయాలను కట్టించి ఒకపండితున్ని ఏర్పాటుచేసి ఆయనకు పూజలు, ఈయనకు భుక్తిని నింపేందుకు గాను కొందరు దాతలు కొంత భూములను దేవాలయానికి ఇచ్చేవారు. కాల క్రమేణ భక్తిని పక్కనపెట్టి భుక్తి కోసం పోయి భక్తిని మరిచి స్వామివారికి కాయకర్పూరం చెలి ంచకుండా ఉన్న దుస్థితి నెలకొంది. మండల పరిధిలోని చిలకలూరి గ్రామంలో చెన్నకేశవ, ఈశ్వరదేవాలయాలు ఉన్నాయి. ఈగుడులకు సంబంధించి దాదాపు 40 ఎకరాల పైచిలుకు భూములు ఉన్నాయి. ఏడాదికోకసారి ఈ భూములను సంబంధిత శాఖ అధికారులు రైతులకు కౌలు వేళాల ద్వారా పాటలు నిర్వహించి దేవాలయాలకు లక్షల్లో అస్తిని వచ్చిన లక్షలాది రూపాయలను స్వామివారికి కాయకర్పూరానికి నైవేద్యానికి వాడుతూ దేవాలయంలో పూజలు నిర్వహిస్తన్న అర్చకునికి నెలకు కొంతసొమ్మును ఇస్తుండడం అనవాయితీ. గ్రామంలోని దేవాలయాలకు ఏడాదికి లక్షలాది రూపాయలు అనాది నుండి నేటి వరకు వస్తున్నప్పటికి నేడు భగవంతునికి ప్రతిదినం కాయకర్పూరాన్ని అందించే పరిస్థితి లేదు. వారానికోకసారి తూతుమంత్రంగా ఏదో జీతం కోసం చేస్తున్నట్లుగా వచ్చి గుడి తలుపులు తీసి వెంటనే మూయడం, వెళ్లడమే గ్రామంలో జరుగుతుంది. ఆలయ అభివృద్ధి సంగతి దేవుడేరుగు ఆలయంలోని స్వామివారికి కనీసం క్రమం తప్పకుండా కాయకర్పూరం నైవేద్యం సమర్పించడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. తాత్కాలిక అలోచనల తీర్మాణాలను మాత్రమే అప్పుడప్పుడుచేస్తున్నారే తప్ప ఆలయ అభివృద్ధికి ఏనాడు శాశ్వత పరిష్కారం చూపడం లేదంటూ గ్రామస్థులు తెలుపుతున్నారు. ఎప్పటికైనా స్వామివారి గుడులను ఆ చెన్నకేశవ ఈశ్వరస్వాములైన దిగివచ్చి అభివృద్ధి చేస్తారేమోనని ఆశతో,భక్తితో గ్రామస్థులు ఎదురుచుస్తున్నారు.



# పార్టీ ఆవిర్భావం నుంచి సేవలందించినా.. గుర్తించని టీడీపీ..!

- నమ్ముకున్న నేత వెంటే క్యాడర్ ..!
- సుధీర్ఘ రాజకీయ అనుభవమున్నా .. పదవులపై ఆశల్లేవ్
- పనిచేసే వారికే పదవులన్నా నినాదం కేవలం ప్రకటనలకేనా ..!?



**కోడుమూరు,జులై 12, ప్రభాతవార్త ః** నియోజకవర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్ మండల్లాలల్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న క్యాడర్‌కు తగిన గుర్తింపు గౌరవం, గుర్తింపు లభించడం లేదని సినియర్ క్యాడర్ ఆవేదన చెందుతోంది. అలాంటి సుధీర్గ రాజకీయం అనుభవమున్న వారికి ఈ రోజు వరకు నమ్ముకున్న పార్టీ నుంచి ఆశించిన గుర్తింపు, పదువులపై ఎలాంటి ఆశలు లేవు. ప్రస్తుత రాజ కీయాలల్లో పదవులు, గుర్తింపు ఇస్తేనే పార్టీలో కొనసాగే వారున్న విషయం తెలిసిందే. కానీ ఆది నుంచి నేటి వరకు ఒకే పార్టీవైపే, ఒకే నేత వెంటే అడుగులేసే క్యాడర్ పలువురకి ఆదర్శంగా నిల్చారనే చెప్పాలి. అలాంటి వారిలో నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరులో బోయ గోపాల్ నాయుడు, మండల కేంద్రమైన గూడూరులో సుందర్‌రాజ్‌తో పాటు సి.బెళగల్ మండలంలో కూడా ఎంతో కాలం నుంచి పనిచేస్తున్న క్యాడర్ ఉన్నారు. అలాంటి సిన్సియార్టీ క్యాడర్‌కు పార్టీ కోసం పనిచేయడమే వారు ఎంచుకున్న నీతిని చాటుకోవాల్సిందే. కోడుమూరు అసెంబ్లీ గడ్డపై గత నాలుగు దశాబ్దాల నుంచి పసుపు జెండ ఎగరక పోయినా ఈ జెండ కింద పనిచేసిన క్యాడర్‌కు ఒకే జెండా .. అదే ఎజెండగా పసుపు నీడన రాజకీయ జీవితం సాగిస్తున్నా వారి సేవలు ఆ పార్టీకి లభించడం గొప్పమాటే అని చెప్పుకోవాల్సిందే.. ఈ రోజు కాక పోయినా .. రే ... పైనా ఈ గడ్డపై పసుపు జెండాను ఎగురవేయలేమా .. అనుకునే రీతిలో తమ పార్టీ తెలుగు దేశం, మా జెండ పసుపు రంగు అనే నినాదంతో తెలుగు దేశం పార్టీకి వెన్నేంటే ఉండి వారి రాజకీయ అనుభవాన్ని కొనసాగించిన వారి సేవలు మరువలేనిదే అని చెప్పుకోవాల్సిందే. అంతే గాకా అలాంటి క్యాడర్‌కు పార్టీ పరంగా ఇబ్బందులున్నా .. వారిపై అనేక సార్లు అక్రమ కేసుల బారిన పడినా లెక్కచేయకుండా పార్టీ కోసం పని చేశారు. ఇలాంటి సేవలందిస్తున్న వారికి జిల్లా తెలుగుదేశం పార్టీ గుర్తించడం లేదనే విమర్శలు రేకితించడం పలువురి పార్టీ శ్రేణుల నుంచి వస్తున్న అభిప్రాయాలు. ఇలా పార్టీ కోసం సేవలందించే వారికి గుర్తింపు లేక పోయినా కూడా ఏనాడు పార్టీ గౌరవానికి దెబ్బతీయకుండా నమ్ముకున్న నేత నీడనే రాజకీయ జీవితాన్ని కొనసాగించే వారికి తగిన గుర్తింపు ఇవ్వాల్సిన జిల్లా స్థాయి అధినేతల అటు వైపు ఆలోచన ఏయడం లేదా అనే విషయంపై పార్టీ శ్రేణులను ప్రశ్నిస్తోంది. ఇది ఇలా ఉంటే సుధీర్ఘ కాలం తరువాత పార్టీకి సేవలందించిన వారిని,త్యాగాలు చేసిన వారికి గుర్తింపు ఇవ్వాలని ఆ దిశగా ప్రయత్నాలు సాగించే రాష్ట్ర అధినాయకత్వం అంతా ఈ నినాదం కేవలం ప్రకటనలకే పరిమితం చేసిందనే విషయంపై విమర్శలకు తావిస్తుందనే చెప్పాలి. ఇలా పార్టీ కోసం పనిచేసిన వారికి గుర్తింపు లేక పోవడం సినియర్ క్యాడర్‌కు కొంత అసంతృప్తి ఉన్నా వారి రాజకీయం నాయకత్వానికి,పార్టీపై పరపు ప్రతిష్టలే తమకు మూలస్థంబాలనే ధోరణితో ముందుకు సాగుతూ వారు ఎంచుకున్న మార్గానికి టీడీపీ జిల్లా అధిష్టానంతో పాటు, ఎంచుకున్న నేత నుంచి క్యాడర్‌కు న్యాయం చేయాలని శ్రేణులు కోరుతున్నారు.

## రాత్రి 8 గంటలకు గుంతకల్ నుంచి ఆలూరు కు బస్సు సర్వీసు నడపాలి..

**: గుంతకల్ డిపో మేనేజర్ కు సిపిఎం డిమాండ్**



**చిప్పగిరి, జూలై 12, ప్రభాతవార్త :** ప్రతిరోజు రాత్రి 8 గంటల కు గుంతకల్ పట్టణం నుంచి ఆలూరు కు బస్సు సర్వీస్ నడపాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు పి. హనుమంతు మండల సిపిఎం నాయకులు విటల్, ఉప్పర గోపాల్ డిమాండ్ చేశారు శనివారం గుంతకల్ డిపో మేనేజర్ గంగాధర్ ను కలిసి సమస్యపై వినతి పత్రం ను అందజేశారు. ప్రతినిత్యం గుంటకల్ నుండి చిప్పగిరి మీదుగా ఆలూరు కు వెళ్లాలంటే సాయంత్రం 6 గంటల నుండి బస్సు సౌకర్యం లేక ప్రయాణికులు, విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. 6 గంటల తర్వాత బస్సు సౌకర్యం లేక ప్రయాణికులు ఆటో వాళ్ళు చెప్పిన రేటుకి విధిగా డబ్బులు చెల్లించి గమ్యాన్ని చేరుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఒక్కోసారి ప్రయాణికులు తక్కువగా ఉంటే ఆటోలు కూడా వచ్చే పరిస్థితి లేదని, గుంటకల్ నుంచి చిప్పగిరి మీదుగా ఆలూరు కి వెళ్లాలంటే మండలంలోని అనేక గ్రామాలు ప్రజలు తీవ్రమైన అవస్థలు ఎదుర్కోలేక ప్రయాణాన్ని కూడా వాయిదా వేసుకోవాల్సిన దుస్థితి. 2020 కరోనా టైం నుండి గతంలో ఉన్న బస్సు సర్వీసును రద్దుచేసి ఈ ప్రాంత ప్రయాణికులు అవస్థలు పడే విధంగా చేశారని, అప్పటినుండి ఇప్పటివరకు అనేకసార్లు సిపిఎం పార్టీ ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని బస్సు సర్వీస్ నడపాలని విన్నవించిన డిపో మేనేజర్ కు చెవికి ఎక్కడం లేదని ప్రజా రవాణా సమస్య పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఇప్పటికైనా గుంతకల్ డిపో మేనేజర్ చిప్పగిరి ఆలూరు మండల ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని వెంటనే రాత్రి 8 గంటలకు బస్సు సర్వీసు నడిపి సమస్య లను పరిష్కరించాలని లేనిచో చిప్పగిరి ఆలూరు మండల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున గుంతకల్ డిపో మేనేజర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

## పట్టణ ప్రజల సమస్యలను పరిష్కరిస్తా -మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్



**వెల్దుర్తి, జులై12, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలోని 14వ వార్డు ప్రజలు తమకు త్రాగునీటి సమస్య ఉందని తమ సమస్యను తీర్చాలని సోషల్‌మీడియాలో తెలుపగా స్పందించిన తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ శనివారం ఆ వార్డును సంద ర్శించారు. గ్రామపంచాయతీ ఇఓ లక్ష్మీనాథ్‌ను అక్కడికి పిలిపించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.పలు సమస్యలను వార్డు ప్రజలు మాజీ ఎంపిపి దృష్టికి తీసుకురాగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు సహాకారంతో సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు నాయకులు వీరభద్రుడు,హరి,బాష తదితరులు పాల్గొన్నారు.

## చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయరాదు-డిపిఓ జి.భాస్కర్




**వెల్దుర్తి, జులై12, ప్రభాతవార్త:** చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయరాదని జిల్లా పంచాయతీ అధికారి(డిపిఓ) జి.భాస్కర్ పట్టణ ప్రజలకు సూచించారు.మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని 3,4,10వ వార్డులలో ఐవిఆర్‌ఎస్ ఫోన్ కాల్స్‌లో భాగంగా శనివారం డిపిఓ, మండల, స్థానిక అధికారులతో కలిసి తిరుగుతూ ప్రజలకు పారి శుద్ధ్యంపై అవగాహన కల్పించారు. మీకు ఇచ్చిన రెండు చెత్తబుట్టలలో ఒకటి తడిచెత్త, ఒకటి పొడిచెత్త వేసి ఉంచాలన్నారు.మీ ఇంటి వద్దకు వచ్చిన రిక్షాలో,ట్రాక్టర్‌లలో మీ ఇంట్లో పోగు చేసిన చెత్తను వేయాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేసి అనారోగ్యానికి గురి కావద్దన్నారు.మీ ఇంటి చుట్టూ మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని డిపిఓ ప్రజలకు సూచించారు.అదేవిధంగా గ్రామ సమీపంలోని వంక వద్ద ఉన్న త్రాగునీటి సంపును,నక్కలతిప్ప వద్ద గల చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ప్లాస్టిక్ కవర్లను ప్రక్కనే పెద్ద గుంత తీసి పూడ్చివేసేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ ఎంపిడిఓ రవికిశోర్, ఇఓ లక్ష్మీనాథ్‌లను ఆదేశించారు. వర్మీకంపోస్టు విక్రయాల గురించి అడిగారు. గ్రామపంచాయతీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి శ్రీనివాసవర్మను కలిసిన వెల్దుర్తి మండల బిజెపి నాయకులు



**వెల్దుర్తి, జులై12, ప్రభాతవార్త:** కేంద్ర ఉక్కు కర్మాగారశాఖ మంత్రి శ్రీనివాస్‌వర్మను శనివారం ఎన్‌హెచ్44 జాతీయరహదారిలో ఉన్న అమకతాడు టోల్‌ప్లాజా వద్ద వెల్దుర్తి మండల బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వెల్దుర్తి మండల బిజెపి అధ్యక్షురాలు యు.శాంతి,నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.శాలువతో ఆయనను సన్మానించి,శివాజి విగ్రహాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లానాయకులు చిన్నబాబు,మండల ఉపాధ్యక్షురాలు మద్దమ్మ,ఆనంద్‌బాబు పాల్గొన్నారు.

## పత్తికొండ సిపిఐ మహాసభకు తరలిన వెల్దుర్తి నాయకులు



**వెల్దుర్తి, జులై12, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలో శనివారం నిర్వహించిన మహాసభకు వెల్దుర్తి మండలం నుంచి సిపిఐ, అనుబంధ సంఘాల నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ,ఏఐటియుసి మండల నాయకులు మాధవస్వామి మాట్లాడుతూ ఆటోయూనియన్, భవన నిర్మాణ కార్మికులు,చిన్నవ్యాపరస్తుల సంఘం నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు అందరు కలిసి పత్తికొండకు బయలు దేరి వెళ్తున్నామన్నారు.

## మధ్యవర్తిత్వం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలి

**- న్యాయవాదులు ఆనంద్, నెట్టికంటయ్య**




**ఆదోనిలీగల్, జూలై12, ప్రభాతవార్త;** మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలను పరిష్కరిం చుకోవాలని మధ్యవర్తిత్వ న్యాయవాదులు ఆనంద్, బి.నెట్టికంటయ్య అన్నారు. ఈ మేరకు శనివారం ఆదోని మంల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి.జె.సుధ ఆదేశాల మేరకు స్థానిక కోర్టు ఆవరణలో మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ కక్షిదారులు తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోరాదన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసులను పరిష్కరించుకునేందుకు ముందుకు రావాలన్నారు. న్యాయవాదుల సమక్షంలో కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. రాజీనే రాజమార్గమని, ఇరువురు రాజీ అయితే ఇరువురు గెలిచినట్లేనని తెలిపారు. మధ్యవర్తిత్వ న్యాయవాదులు ఎం.వి.లోకేష్‌కుమార్, బి.వీరేష్, ఎన్.రామాంజనేయులు పాల్గొన్నారు.

## శ్రీచౌడేశ్వరీ ఆలయ అభివృద్ధికి రూ.25 వేలు విరాళం



**బనగానపల్లె, జూలై 12,ప్రభాతవార్తః** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరీదేవి అమ్మవారి ఆలయానికి శనివారం అనంతపురం జిల్లా వాస్తవ్యులు లింగారెడ్డి గారి సన్ముఖరెడ్డి ధర్మపత్ని సే ్వతా వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు రూ.25 వేల చందాను ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ టివి కుమార్‌రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక పండితులకు అందజేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మహానందిలో జడ్జి పూజలు



**మహానంది, జూలై 12, ప్రభాతవార్తః** మహానందీశ్వరస్వామి సన్నిధిలో ఆళ్లగడ్డ జూడి షియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ భాస్కర్ దంపతులు పూజలు నిర్వహించారు. శనివారం స్వామదర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ముఖ మండపం వద్ద టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య, స్వాగతం పలికారు. అనంతరం కామేశ్వరీ దేవి సమేత మహానందిస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేదపండితులు రవిశంకర్ అవధాని, వేదమంత్రోశ్చరణ మధ్యతో కండువా కప్పిస్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట కానిస్టేబుల్ శేషన్న తదితరులు ఉన్నారు.

## వైఎస్సార్సీపీ మండల యూత్ అధ్యక్షుడిగా రాజు నియామకం

**- గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తా - వైఎస్సార్సీపీ మండల యూత్ అధ్యక్షుడిగా రాజు**



**దేవనకొండ, జూలై12, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండకు చెందిన బి.రాజును వైఎస్సార్సీపీ మండల యూత్ అధ్యక్షుడిగా నియమించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వైసీపీ పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు తెలిపారు. పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనకు ఈ పదవి ఇవ్వడం పట్ల ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి, మండల జెడ్పీటీసీ కిట్టు, ఎంపీపీ లక్ష్మిదేవి, మండల వైఎస్సార్సీపీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్ముందు కూడా పార్టీ పటిష్టత కోసం, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం చేసేందుకు మరింతగా కృషి చేస్తానని పేర్కొన్నాడు.

## శివపురం సంగమేశ్వరం లిఫ్టల నుంచి నీళ్లు వదలాలి



**కొత్తపల్లె, జూలై 12, ప్రభాతవార్తః** నీరుపారుదలశాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి శివపురం, ఎత్తిపోతల పథకాల ద్వారా ఎండుతున్న పంటలకు సాగునీరు విడుదల చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి యేసురత్నం, మండల కార్యదర్శి ఎన్ స్వాములు డిమాండ్ చేశారు. కృష్ణానదిల నీరు పుష్కలంగా వున్నా కొత్తపల్లె మండలంలోని శివపురం, సంగమేశ్వరం ఎత్తిపోతల పథకాల కింద సాగుచేసిన పంటలు సరైన వర్షాలు లేక ఎండిపోతున్నాయి. రైతులు వేసిన పంటలను చెడగొట్టుకునే పరిస్థితి వచ్చింది. అయినా అధికారులకు ఎండుతున్న పంటలు కనిపించడం లేదని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే జయసూర్య జోక్యం చేసుకొని అధికారులను కదిలించి కనీసం ఈవారంలోనైనా శివపురం, సంగమేశ్వరం ఎత్తిపోతల పథకాల నుంచి నీరు విడుదల చేసేందుకు చర్యలు చేపట్టి రైతాంగాన్ని అదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ఈనెల 15నుంచి 19 వరకు ఉచిత కంటి ఆపరేషన్‌లు



**గోనెగం డ్ల, జూలై12, ప్రభాతవార్త :** కంటి ఆపరేషన్ అవసరమైన నిరుపేదలకు ఈ నెల 15 నుంచి 19వ తేది వరకు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు ఆర్ కే కంటి ఆసుపత్రి యందు ఉచితంగా కంటి ఆపరేషన్‌లు నిర్వహిస్తున్నట్లు రోటరీక్లబ్ అధ్యక్షుడు శ్రీనాథ్‌రెడ్డి,ఆర్ కే కంటి ఆసుపత్రి వైద్యులు హేమంత్‌కుమార్ తెలిపారు. శనివారం మండల కేంద్రమైన గోనెగండ్లలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిభిరం ఏర్పాటు చేశారు.ఈవైద్య శిబిరంకు 160 మంది కంటి రోగులు హాజరయ్యారు.వారికి కంటి పరీక్షలు నిర్వహించి అందులో 46 మందికి శుక్లాలు ఉన్నట్లు నిర్ధరణ చేసి వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మిగత వారికి ఉచితంగా మందులు కంటి చుక్కలు మందులు అందజేశారు.ఉచిత ఆపరేషన్ ఆవకాశంను పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుధాకర్‌రావు, నటరాజారెడ్డి, బీరప్ప, మాచాని నాగరాజు, కేశవరెడ్డి, రాజు, రవీంద్ర, శంకర్‌లు పాల్గొన్నారు.

## ఈనెల 15లోపు పంటల భీమా తప్పని సరిగా చేసుకోవాలి



**గోనెగండ్ల, జూలై12, ప్రభాతవార్త :** ఈ ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటలను ఈనెల 15లోపు రైతులు పంటల భీమా ఇన్సూరెన్స్ చేసుకోవాలని ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ,మండల వ్యవసాయశాఖ ఆధికారి హేమలత కోరారు.శనివారం గోనెగండ్ల వ్యవసాయశాఖ కారా ్యలయంలో మాట్లాడుతూ ప్రధాన పంటలు పత్తికి ఎకరంకు రూ.2000,వేరుశనగకు,రూ.560,వరికి రూ.80, రెడ్ చిల్లికి రూ.360, ఉల్లికి రూ.90, ప్రకారం ప్రిమియం చెల్లించాలన్నారు. కావున రైతులు కచ్చితంగా పంటలకు ఇన్సూరెన్స్ చేయించు కోవాలన్నారు. అతివృష్టి, అనావృష్టి కారణంగా పంటలు దెబ్బతింటే పంటల దిగుబడి ఆదారంగా యూనిట్ ప్రకారం రైతులకు ఇన్సూరెన్స్ వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. కావున ప్రతి రైతు రైతుసేవా కేంద్రాల దగ్గర సిబ్బందిని సంప్రదించి పంటల భీమా చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు ఉచితంగా పండ్ల మొక్కల పంపిణీ

**గోనెగండ్ల, జూలై12, ప్రభాతవార్త:** పండ్ల పంట సాగు పట్ల ఆసక్తి గల రైతులకు ఉచితంగా పండ్ల మొక్కలను అందజేస్తున్నట్లు ఏపీవో మహమ్మద్ భాషా,ఎఫ్ఏ రాంపురం రఫిక్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు తమ పంట పొలాలలో గట్ల దగ్గర బావి దగ్గర నీటి వసతి కల చోట ఈ మొక్కలు నాటుకోవాలని కోరారు.కొబ్బరి,జామ,పండ్ల చెట్లను అందజేస్తున్నారు.ఇప్పటి వరకు 650 మంది రైతులకు పండ్ల మొక్కలను అందజేశారు.మొక్కలను ఉచితంగా ఇవ్వడమే గాక మొక్కలను పెంచేందకు ఆయ్యే ఖర్చులను కూడా ప్రభుత్వమే భరిస్తుంది.ఆ మొత్తాన్ని రైతు అకౌంట్‌లో జమ చేస్తున్నట్లు తెలిపారు.కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## యాగంటిలో వేళాలు

**బనగానపల్లె, జూలై 12, ప్రభాతవార్తః** బనగానపల్లె మండలంలోని యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం నందు ఈనెల 15న 10 గంటల నుంచి ఐస్‌క్రీమ్, పండ్లు, బొమ్మలు, రక్షాధారాలు, రుద్రాక్షమాలలు, ఖరుంగలిమాలలు, పూసల మాలలు, రాగి కడియాలు అమ్ముకొనడానికి షీల్డ్ టెండర్లు మరియు బహిరంగ వేళాలు దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో నిర్వహించబడునని ఆలయ కార్యనిర్వాహణ అధికారి తెలిపారు. అసక్తి అర్హత గల వారు వేలం డిపాజిట్ చెల్లించి బహిరంగ వేళాల్లో పాల్గొనవచ్చని ఈవో తెలిపారు. ఇతర వివరాలకు కార్యనిర్వాహణ అధికారి కార్యాలయం నందు సంప్రదించాలని ఈవో పాండురంగారెడ్డి తెలిపారు.

## నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

**- ఎస్ఐ కేసి తిరుపాల్**



**బేతంచెర్ల, జూలై 12, ప్రభాతవార్తః** వాహన చోదకులు నిబంధనలు పాటించకపోతే కఠినచర్యలు తప్పవని ఎస్ఐ కేసి తిరుపాల్ హెచ్చరించారు. శనివారం పెట్రోల్ బంకు సమీపంలో వాహనాలు తనిఖీచేస్తు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. అలాగే హెల్మెంట్ ధరించని వాహనదారులపై సరైన ధృవపత్రాలు లేని వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. రహదారుల నిబంధనలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని వాహన చోధకులకు హితవు పలికారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు పెంచాలని సమ్మె

**ఆత్మకూరు, జూలై12, ప్రభాతవార్త:**




మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచే వరకు ఆందోళనలు చేస్తునే ఉంటామని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఎపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ పెడరేషన్ నాయకులు నాగన్న, పెద్దనాగరాజులు అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద దీక్ష శిభిరంలో నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్ కార్మికులకు పర్మినెంట్ చేయాలన్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలన్నారు. అప్కాస్ రద్దు చేసి ప్రవేట్ ఏజెన్సీలకు అప్పగించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించాలన్నారు. గత 17 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలైన రిటైర్మెంట్ బెనిపిట్స్, ఎక్స్‌గ్రేషియా, రూ.5నుండి రూ.7లక్షలకు పెంపు చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఫిఎఫ్ చెలి ంచాలన్నారు. మున్సిపల్ కార్మికులు జయన్న, తిమయ్య, ఖాజా, సురేష్, రాజేష్, సామక్క, సువర్ణమ్మ, పాల్గొన్నారు.

## మాకు చదువుకోవాలని ఉంది



**హోళగుంద , జూలై12, ప్రభాతవార్త:** మాకు చదువుకోవాలని ఉంది మా గ్రామం నుండి సరైన వసతులు లేక పొలం పనులు పోతున్నామని సరస్వతి పార్వతి లు అన్నారు. విద్యార్థులు మాట్లాడుతూ మది లింగదహళ్లి గ్రామం ప్రభుత్వ పాఠశాలలో ఐదవ తరగతి పూర్తిచేసుకుని కేజీబీవీ పాఠశాలలో ఆన్లైన్ దరఖాస్తు చేసు కున్నారు. కేజీబీవీలో సీటు రాకపోవడంతో దళిత సామాజిక వర్గం ఎస్సీ మాదిగ కులానికి చెంది వలస కూలీలు అయిన వీరి తల్లిదండ్రులు ఆరవ తరగతి కోసం హెబ్బటం లేదా హుళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించి ప్రతిరోజు తమ గ్రామం నుంచి పంపించ డానికి సరైన వసతి లేక ఎక్కడ పాఠశాలలో చేర్పించక ఇంటి వద్దనే ఉంచుకొని కూలీ పనులకు పంపిస్తున్నారు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు తాము వలస పోతే తమ పిల్లలను తమ వెంట తీసుకుపోతామని ఇక్కడ ఒంటరిగా వదిలి వెళ్ళలేము అని పేర్కొంటున్నారు. తమకు చదువుకోవాలని ఉందని అయితే తమ తల్లిదండ్రులు పాఠశాలలో చేర్పించకపోవడంతో తాము చదువుకోలేక కూలీ పనులకు పోతున్నామని అధికారులు సహాయం చేసి కేజీబీవీలో సీటు ఇప్పిస్తే హాస్టల్లో ఉండి చదువుకుంటామని ఈ విద్యార్థులు చెబుతున్నారు కావున జిల్లా ఉన్న అధికారులు తమను కేజీబీవి పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు చేపట్టి విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు

## సిపిఐ మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా బీ.మారప్ప



**హోళగుంద , జూలై12, ప్రభాతవార్త:** సిపిఐ ఆలూరు తాలూకా 12వ మహాసభలు సందర్భంగా సిపిఐ కర్నూలు జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య సమక్షంలో సిపిఐ హోళగుంద మండల కార్యదర్శిగా పెద్దహ్యాట బీ.మారెప్ప ను రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సిపిఐ నాయకులు కాలనీవాసులు హర్ష వ్యక్తం చేశారు ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ కోసం తనవంతు గా కృషి చేసి పార్టీకి మండలంలోని ముందుండి నడిపిస్తానని అన్నారు తన కృషిని గుర్తించి రెండోసారిగా నన్ను ఎన్నుకున్న జిల్లా కార్యదర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అలాగే మండల సహాయ కార్యదర్శి కే రంగన్న ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి ఎస్ కృష్ణయ్య వెంకన్న నూరు భాష మస్తాన్వలి యూసుఫ్ మ మాయా సంఘం అధ్యక్షులు జాయిదమ్మ భూలక్ష్మి వనజమ్మ బసమ్మ కాజ ముని హర్ష వ్యక్తం చేశారు మారెప్ప రంగన్న హోలగుంద మండలంలో నెలకొన్న సమస్యల పట్ల స్పందిస్తూ సిపిఐ అనుబంధ సంఘాలు ప్రజా పోరాటాలలో ముందుండి పోరాడే వ్యక్తులని అన్నారు

## స్టేట్ డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ కలిసిన కౌతాలం మండలం నాయి బ్రాహ్మణ



**కర్నూల్ హాస్పిటల్, జూలై 12 ,ప్రభాతవార్త:** ఈరోజు ఉమ్మడి కర్నూలు జిల్లా నాయి బ్రాహ్మణ స్టేట్ డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ గారిని కౌతాళం మండలం నాయి బ్రాహ్మణ సోదరులు శాలువా, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్క రించడం జరిగింది, అనంతరం నాయి బ్రాహ్మణ సోదరులు ఆర్థిక రుణ సదుపాయాలు మరియు దేవస్థానాలలో, రాజకీయాలలో సమాన హక్కులు కావాలని కోరగా, డైరెక్టర్ గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించిందని గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు నాయి బ్రాహ్మణులకు అండగా ఉంటారని దేవాలయాల కళ్యాణకట్టలో పనిచేసే నాయి బ్రాహ్మణులకు 25,000 కనీస వేతనమును పెంచారని అంతేకాకుండా దేవస్థానాలలో పాలకమండల సభ్యులుగా అవకాశం కల్పించిందని మరియు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను త్వరలో ఆదరణ పథకం 3 ద్వారా పనిముట్ల సబ్సిడీ అవకాశం కల్పిస్తూదని పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న హాస్పటల్లో ఖాళీగా ఉన్న నాయి బ్రాహ్మణ పోస్టులను మన కూటమి ప్రభుత్వం త్వరలో భర్తీ చేస్తుందని అంతే కాకుండా దేవస్థానం సంబంధించిన సమస్యలు, మన నాయి బ్రాహ్మణులకు సంబంధించిన సమస్యలన్నీ పరిష్కరిస్తానని మాట్లాడడం జరిగింది, కౌతాల మండలం నాయి బ్రాహ్మణ అధ్యక్షులు శివరాజు, మరియు ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

## విజయకుమార్‌ను కలిసిన కౌతాళం నాయిబ్రాహ్మణసేవా సంఘీయులు

**కౌతాళం, జూలై12, ప్రభాతవార్త;** ఏపీ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పాలకవీటి విజయ్‌కుమార్‌ను శనివారం కౌతాళం నాయిబ్రాహ్మణ సేవా సంఘీయులు కలిసి శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా కౌతాళం నాయి బ్రాహ్మణ సంఘీ యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నుంచి నాయిబ్రాహ్మణుల కుల వృత్తి వారికి రుణ సదుపాయాలు కల్పిస్తూ ఆర్థికంగా వృద్ధి చెందేలా కృషి చేయాలని, దేవదాయశాఖలో, రాజకీయాల్లో సమాన హక్కులు కల్పించి నాయిబ్రాహ్మణుల అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. అనంతరం ఏపీ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ మరియు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పాలకవీటి విజయ్‌కుమార్ స్పందిస్తూ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో నాయిబ్రాహ్మణులు కూటమి ప్రభుత్వం ద్వారా ఈ నాలుగేళ్లలో అనేక సంస్కరణలు అందుకుంటారని, దేవదాయశాఖలో, రాజకీయాల్లో సమాన హక్కులు కల్పించేవిధంగా కృషి చేస్తానని తెలియజేశారు. అనంరం పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కౌతాళం మండల నాయిబ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షులు శివరాజు, ఉపాధ్యక్షులు రామకృష్ణ, గౌరవాధ్యక్షులు రంగయ్య, సెక్రటరీ ఈరన్న, జాయింట్ సెక్రటరీ రామకృష్ణ, కౌన్సిలర్ తిక్కయ్య, లక్ష్మన్న, ప్రచార కార్యదర్శి అనిల్‌కుమార్, కమిటీ మెంబర్స్ రవి, కె.రవి, బాలకృష్ణ, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

**GENERAL NOTICE**

My Client Mr.Padegal Murlidar Son of Late Padegal Girappa Setty, Resident of House No.21/134/10, S.K.D.Colony, 1st Road, Adoni-518301, Kurnool District, A.P. has lost the Original Document bearing Number 2526/1997 dated 17.09.1997 and Document bearing Number 1477/1990 dated 24.04.1990 pertaining to a factory situated on Adoni-Sirguppa Road, Adoni, Kurnool District, A.P. on 10.05.2025. A Police complaint has been preferred and the Inspector of Police No 1 Town Police Station, Adoni is pleased to issue a Certificate about not tracing the same.

My Client States that he has not mortgaged, he has not created third-party rights over the said documents as such of those persons who ever traces the same, may return the same to my client or to me.

Sd/- A.MD.LATEEF AHMED
Advocate, Adoni
Cell: 98856 54050.

# నంద్యాల జిల్లా నీటిపారుదల సలహా మండలి.. సమావేశం








**నంద్యాల జులై 12, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల జిల్లా కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆధ్వర్యంలో జిల్లా నీటిపారుదల సలహా మండలి సమావేశంలో సహచర మంత్రి ఎన్ ఎండి ఫరూక్, స్థానిక ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గౌరు చరితా రెడ్డి, గిత్త జయసూర్యలతో కలిసి పాల్గొన్న రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపా యాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి. నంద్యాల జిల్లా నీటిపారుదల సలహా మండలి సమావేశం **(ఖరీఫ్ 2025 26)**

**పులివెందు లకు సైతం నీళ్లు ఇచ్చిన చరిత్ర తెలుగుదేశం పార్టీది :** బీసీ జనార్దన్ రెడ్డిసాగునీటి ప్రాజెక్టుల విషయంలో మాట్లాడే అర్హత వైసిపికి లేదు..ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి రైతులకు అందుబాటులో ఉంటూ, ఆయా సమస్యలను పరిష్కరించి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా కృషి చేయాలని సూచించిన మంత్రికొత్తగా ఎన్నికైన నీటి సంఘాల సభ్యులకు శుభాకాంక్షలునీటి సంఘాల సభ్యులు బాధ్యతగా వ్యవహరించి, నీటిని వృధా కానివ్వకుండా రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది దౌర్జన్యంగా సాగునీటిని ఎవరు తరలించుకుపోకుండా పార్టీలక తీతంగా రైతులకు న్యాయం చేయడమే లక్ష్యంగా నీటి సంఘాల సభ్యులు పని చేయాలిగోరుకల్లు రిజర్వాయర్ మాజీ ప్రధాని పివి నరసింహా రావు ఆధ్వర్యంలో ప్రారంభిస్తే.. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం రూ. 300 కోట్ల నిధులు ఖర్చు చేయడంతో నేడు ఆ రిజర్వాయర్ ద్వారా కడప, నంద్యాల జిల్లాలో దాదాపు 2 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు ఇవ్వగలుగుతున్నామని ధైర్యంగా చెప్పగలంగౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతోనే అవుకు రిజర్వాయర్ కు కూడా నీళ్లు తీసుకు రాగలిగాము. గాలేరు నగరి సుజల స్రవంతి ప్రాజెక్టులో దశాబ్ద కాలంగా కాలువలు తవ్వి వదిలిపెడితే.. ఆయా ఇబ్బందులను పరిష్కరించి అవుకు ప్రాజెక్టుకు నీళ్లు తీసుకొచ్చి రిజర్వాయర్ నింపిన చరిత్ర టిడిపిది..పులివెందులకు నీళ్లు కూడా.. గాలేరు నగరి సుజల స్రవంతి ద్వారానే ఇచ్చిన ఘనత కూడా సీఎం చంద్రబాబుదే..గత ప్రభుత్వం అలగనూరుకు కనీసం రూ . 3 కోట్లు కూడా ఖర్చు చేయలేని పరిస్థితి.. అటువంటి వైసీపీ నేతలకు నీటిపారుదల ప్రాజెక్టుల గురించి.. తెలుగుదేశం పార్టీ గురించి మాట్లాడే అర్హత లేదుసిగ్గుతో తలదించు కోవాల్సిన వైసీపీ నేతలు నేడు సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడటం విడ్డూరం సముద్రంలోకి వృధాగా పోతున్న నీటిని బనకచర్ల ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంటే రాజకీయం కోసం విమర్శలు చేస్తున్నారునేడు తెలంగాణ రాజకీయ నాయకులు చేస్తున్న విమర్శలకు స్థానికంగా ప్రతిపక్ష నేతలు ఎందుకు స్పందించడం లేదువేల టీఎంసీలు సముద్రంలోకి వృధాగా పోతుంటే రెండు రాష్ట్రాలకు నష్టమేత్వరలో బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రమంత్రిని కలిసి దాని ఆవశ్యకతను తెలియజేయనున్నాంనేడు మొదలుపెట్టే ప్రాజెక్టులు భవిష్యత్ తరాల కోసం.. కాబట్టి రాజకీయాలక తీతంగా అందరూ మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందిగోరుకల్లు రిజర్వాయర్ కట్టలు ఎప్పటికప్పుడు తెగుతున్న క్రమంలో శాశ్వత పరిష్కారం కోసం ముఖ్యమంత్రి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్ళనున్నాంఉమ్మడి కర్నూల్ జిల్లా శాసన సభ్యులందరూ కలిసి గుండ్రేవుల ప్రాజెక్టు కోసం తీర్మానం చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి..ఈ సమావేశంలో పాల్గొన్న రైతులు, రైతు సంఘాల నాయకులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తక్కువ ధరకు వస్తుందని తాకట్టు పెట్టుకుంటే.. అంతేసంగతలు!

**: నకిలీబంగారుతో ప్రైవేట్ ఫైనాన్స్‌లకు లక్షల్లో టోకరా..!?**

**: మండలంలో హల్‌చల్ చేస్తున్న నకిలీ బంగారు తాకట్టు వదంతులు**



**బేతంచెర్ల, జూలై 12, ప్రభాతవార్త:** భారతీయ సాంప్రదాయాల్లో అత్యంత మగువలకు మక్కువ అయిన బంగారం తక్కువ దరకు వస్తుందని తాకట్టు పెట్టుకుంటే ఉన్నది ఉంచుకున్నది పోయిందన్న సామెతను నిర్ధారణ చేసేవిధంగా బేతంచెర్లలో నకిలీ బంగారు తాకట్టు విషయంలో వదంతులు హల్‌చల్ చేస్తున్నాయి. బేతంచెర్లకు చెందిన కొందరు మాయగాళ్లు ఏకంగా ఓ ప్రైవేట్ ఫైనాన్స్‌లో మూడు నకిలీ బంగారు గాజులను తాకట్టు పెట్టి దాదాపు రూ.3.50 లక్షల తీసుకున్నట్లు వదంతులు వచ్చాయి. ఫైనాన్స్ అప్రోజర్లను సైతం బోల్తా కొట్టించి నకిలీ బంగారు పెట్టి నగదు కాజేసిన విషయాని న్న సంబంధిత ఫైనాన్స్ ఉన్నతాధికారులు అలస్యంగా గుర్తించి క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. దీంతో తేలుకుట్టిన దొంగల్లా క్షేత్రస్థాయి సిబ్బంది నకిలీ బంగారు తాకట్టు పెట్టిన మోసగాళ్ళకు సమాచారం ఇచ్చి తమసొమ్ము ఇవ్వకపోతే కేసులు పెడతామని హెచ్చరించినట్లు తెలిసింది. దీంతో నకిలీ బంగారు పెట్టిన మాయగాళ్లు మరో బ్యాంకులో బంగారు అప్రోజర్‌గా ఉన్న వ్యక్తికే వలపన్ని అతనితో నగదు కట్టించి నకిలీ బంగారు గాజులను సంబంధిత ప్రైవేట్ ఫైనాన్స్ నుండి విడిపించారు. ఇంతవరకు గుట్టుచప్పుడుగా సాగిన తంతు మాయగాళ్ళ మాటలకు మోసపోయిన బంగారు అప్రోజర్ డబ్బుల కోసం మరో ప్రైవేట్ ఫైనాన్స్‌ను నకిలీ బంగారు గాజులతో ఆశ్రయించగా ఓ ఫైనాన్స్ సిబ్బంది ఇవి నకిలీవని హెచ్చరించి వదిలిపెట్టింది. మరో ఫైనాన్స్‌ను ఆశ్రయించడంతో విషయం బయటకు పొక్కింది. ఈతంతు పోలీసులకు చేరినట్లు సమాచారం అయితే నకిలీ బంగారు గాజుల్లో కొంతమేర మాత్రమే నకిలీ ఉందని బాధితునికి ఆ బంగారు గాజులను అప్పగిస్తు మిగిలిన డబ్బులను తిరిగి ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చినట్లు పట్టణంలో వదంతులు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా బ్యాంకు అప్రోజర్లనే ప్రైవేట్ ఫైనాన్స్ సిబ్బందిని బురిడి కొట్టించే నకిలీ బంగారం ఉంది అంటే మరి సామాన్యులు బంగారు రేట అధికంగా ఉందని ఆశపడి తక్కువ ధరకు వస్తుందని తాకటు పెట్టుకుంటే అంతేసంగతి అన్న విషయాన్ని గుర్తించి తస్మాత్ జాగ్రత్తగా ఉండాలి.

## మద్దిలేటయ్యలో కిక్కిరిసిన.. భక్తులు

**బేతంచెర్ల, జూలై 12, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవి పుణ్యక్షేత్రమైన శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం నందు శనివారం భక్తులు కిక్కిరిశారు. రైతులు ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో వ్యవసాయం ప్రారంభించేందుకు అలాగే విద్యార్థులకు విద్యాసంస్థలు ప్రారంభం కావడంతో విద్యార్థులనుబడిలో చేర్పించేందుకు ముందుగా స్వామివారికి మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడం జరిగింది.



దీంతో ఆలయ పరిసరాలు కిక్కిరిశాయి. ఈవో ఉప కమిషనర్ రామాంజనేయులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకున్నారు.

## హెల్మెట్ వాడకం గురించి అవగాహన



**కోయిలకుంట్ల జులై 12, ప్రభాతవార్త**

కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ మరియు నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ సింగ్ రాణా ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ ఆధ్వర్యంలో కోయిలకుంట సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమంత్ నాయక్ మరియు కోయిలకుంట్ల ఎస్సై మల్లికార్జునరెడ్డి మరియు సంజాముల ఎస్ఐ రమణయ్య లు రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా కోయిలకుంట్ల టౌన్ బనగానపల్లి రోడ్డు సర్కిల్ నందు ఆటో డ్రైవర్లు మరియు మోటార్ వెహికల్ నడిపే వారికి హెల్మెట్ వాడకం గురించి మరియు ఆటో డ్రైవర్ల ప్రవర్తన మరియు వారు మైంటైన్ చేయవలసిన ఆటోకు సంబంధించిన రికార్డుల గురించి మరియు ఏదైనా రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే గోల్డెన్ అవర్ లో వారు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించడమైనది

## ఆటల ఆడితే మంచి ఆరోగ్యాన్ని సంపాదించుకున్నటే.

**: ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి..**

**ఆదోని జులై 12 ప్రభాతవార్త.** : ఆటలు ఎంత బాగా ఆడితే అంత మంచి ఆరోగ్యాన్ని సంపాదించుకున్న వారమవుతామని ఎమ్మెల్యే పార్థసారధి తెలిపారు. శనివారం సౌత్ ఇండియా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదోనిలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పాల్గొని టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి శనివారం, ఆదివారం రోజు ప్లే గ్రౌండ్ నిండా చేరి మంచి మంచి ఆటలు ఆడుకోవాలని ఆటలు ఆడడం ద్వారా మాత్రమే మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోగలమని అన్నారు. ఆటలు ఆడడానికి ఆదోనికి విచ్చేసినటువంటి అతిథులందరికీ కూడా స్వాగతం సుస్వాగతం తెలియజేసి ఆదోనికి మరికొన్ని ఊర్ల నుండి కూడా ఆటలు ఆడుకోవడానికి రావాలని వారికి ఆతిథ్యం ఇవ్వడానికి ఆదోని ఈరోజు సిద్ధంగా ఉందని అన్ని ఏర్పాట్లు కూడా చేయిస్తామని ఎమ్మెల్యే పార్థసారథి గారు తెలిపారు.

## రోడ్డు భద్రతపై అవగాహన

**రుద్రవరం, జులై 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆలమూరు గ్రామంలో శనివారం రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్ఐ మహమ్మద్ రఫీ తెలిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు రేంజ్ డిఐజి అదేశాల మేరకు మరియు నంద్యాల జిల్లా ఎస్పీ సూచనల మేరకు ప్రతి శనివారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా మండలంలోని ఆలమూరు గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించి రోడ్డు ప్రమాదాలు, కొత్తగా పెరిగిన జరిమానాలు, మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యధికంగా మైనర్లు వాహనాలు నడపడం, వాహనాల యొక్క ప్రాముఖ్యత వాటి పర్యావసనాలు తదితర విషయాల గురించి ప్రజలను హెచ్చరిస్తు తగు సూచనలు ఇవ్వడంజరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఎఎస్ఐ రాంభూపాల్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది ప్రజలు వాహనదారులు పాల్గొన్నారు.



# బనగానపల్లె వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశం

**బనగానపల్లె, జూలై 12, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ధనలక్ష్మి ఫంక్షన్‌హాల్ నందు బనగానపల్లె కార్యకర్తల విస్తృస్థాయి సమావేశం నిర్వహించి బాబు ష్యూరిటి మోసం గ్యారెంటీ క్యూఆర్ కోడ్‌ను విడుదల చేసిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా వైస్సార్‌సీపీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, జిల్లా పార్టీ పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, యువజన విభాగం ప్రధాన కార్యదరి్శ కాటసాని ఓబుల్‌రెడ్డి, నియోజకవర్గ వైఎస్సార్‌పార్టీ సీనియర్ నాయకులు కాటసాని ప్రసాద్‌రెడ్డి, చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పెద్ద ఎత్తున వైఎస్సార్‌పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతనిధులు అన్ని అనుబంధ సంఘాల కన్వీనర్లు, సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్బంగా మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీఇ జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డిలు, ఎమ్మెల్సీ కల్ప లతారెడ్డి, ఎర్రబోతుల పాపిరెడ్డిలు, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్‌రెడ్డి, సీనియర్ నాయకులు కాటసాని ప్రసాద్‌రెడ్డి, చల్లా విఘ్నేశ్వర్‌రెడ్డిలు



మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సృష్టిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో అక్రమంగా జైలుకు పంపుతున్నారన్నారు. ఎటువంటి సబంధం లేని మైనార్టీలపై అక్రమ కేసులు జైలుకు పంపిన ఘనత వారికే దక్కుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అంటూ ప్రజలను మోసం అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మళ్లీ అధికారం మనదే జగనన్న 2.0ను కూటమి నాయకులు చవిచూడాల్సి వస్తుందని తెలిపారు. కూటమి నాయకులకు వత్తాసు పలుకుతున్న నాయకులకు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఏవరు అధైర్యపడవద్దని వైఎస్సార్‌పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు అన్ని అనుబంధ సంఘాల సభ్యులు, కాటసాని అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రత్యేక పూజలతో ప్రతిష్టాపన

**– అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**మంత్రాలయం, జూలై12, ప్రభాతవార్త;** మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం కొల్హాపూర్‌లో పలు విగ్రహాలకు పీఠాధిపతి శనివారం పున: ప్రతిష్టాపన చేశారు. ఇందులో రాముడు, సీత, లక్ష్మణ, మృత్తిక బృందావనాలకు పున: ప్రతిష్టాపన చేశారు. అంతకముందు విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్టించారు. అనంతరం భక్తులకు అనుగ్రహ సందేశం ఇచ్చారు. భక్తులను ఫల, పుష్ప, మంత్రాక్షింతలతో ఆశీర్వదించారు.

**– శ్రీమఠానికి రూ.2 లక్షలు విరాళం**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి ఓ భక్తుడు రూ.2 లక్షలు విరాళంగా ఇచ్చినట్లు మఠం మేనేజర్ ఎస్.కె.శ్రీనివాసరావు శనివారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు.... బెంగళూరు పట్టణానికి



చెందిన కౌశల్ కావలె అనే భక్తుడు ఉచిత అన్నదానానికి ఈ విరాళం అందజేశాడన్నారు. భక్తుడిని పీఠాధిపతి ఫల, పుష్ప, మంత్రాక్షింతలతో ఆశీర్వదించారు.

# ప్రతిఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**- ఆదోని ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు**

**ఆదోనిలీగల్, జూలై12, ప్రభాతవార్త;** ప్రతిఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఆదోని ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు అన్నారు. శనివారం ఆదోని పట్టణంలోని శ్రీనివాస భవన్ వద్ద ఉన్న రైతు బజార్ ముందు ఆదోని డీయస్పీ హేమలత ఆదేశాల మేరకు రోడ్డు భద్రత–ప్రమాదాల నివారణ, మోటార్ వెహికల్ యాక్ట్ గురించి ప్రజలకు, వాహనదారులకు తెలియజేశరు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. ఎక్కడ పడితే అక్కడ వాహనాలను పార్కింగ్ చేయరాదన్నారు. టూవీలర్ వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలన్నారు. కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్టు ధరించాలన్నారు. ప్రతి వాహనదారుడు వాహనం యొక్క ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్స్ తదితర రికార్డులను కలిగి ఉండాలన్నారు. లేనిపక్షంలో జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, వాహనదారులు పాల్గొన్నారు.



## ఫారెస్ట్ స్థలాన్ని అక్రమిస్తే చర్యలు తప్పవు



**మహానంది, జూలై 12,ప్రభాతవార్త:** ఫారెస్టు స్థలాన్ని అక్రమిస్తే చర్యలు తప్పవని డిప్యూటి రేంజర్ అధికారి హైమావతి తెలిపారు. మహానంది గ్రామంలోని పార్వతీపురం కాలనీ వద్ద ఉన్న ఫారెస్టుస్థలంలో స్థానికులు వ్యాపారా కేంద్రాలను నిర్వహించుకుంటున్నారు. అయితే అక్కడ శాశ్వత కట్టడాలు చేసుకుంటుండడంతో గత కొద్దిరోజుల క్రితం హెచ్చరికలు జారీచేశారు. శనివారం ఫారెస్టు సిబ్బందితో అక్కడికి చేరుకొని కొంతవరకు కట్టడాలను తొలగించారు. వ్యాపారులు గడువు కోరవడంతో సమయం ఇచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ కుమార్, నాగేంద్రయ్య, శ్రీనివాసులు, రాణా ప్రతాప్, శంకర్‌బాయి, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

## కూలిన ఇంటి మిద్దే.. తృటిలో తప్పిన ప్రమాదం

**: భోజనం చేస్తుండగా ఊహించని విదంగా మిద్దే శబ్ధం చేస్తుకూలింది**



**గోనెగండ్ల, జూలై, 12, ప్రభాతవార్త** మండల కేంద్రమైన గోనెగండ్లలోని బీసీ కాలనీలో శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు ఇంటి మిద్దే కూలింది. మిద్దే కూలే శబ్ధం రావడంతో కుటుంబసభ్యులు అందరు ఒక్కసారిగా పరుగు పరుగున ఆరుబయటకు వచ్చారు. దీంతో ప్రాణాపాయం తృటిలో తప్పింది. బోయ కౌలుట్లయ్య కుటుంబం కూలీ పనులు చేస్తు జీవనం సాగించేవారు. అయితే శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో ఇంట్లో బార్యపిల్లలతో కూర్చోని భోజనం చేస్తుండగా ఊహించని విదంగా మిద్దే శబ్ధం చేస్తుకూలింది. శబ్ధం విన్న వెంటనే అందరు ఆరుభయటకు పరుగులు పెట్టారు. మిద్దే కూలిపోయింది. ఉన్న ఒక్క ఇళ్లు కూలీ పోవడంతో నిరాశ్రయులు అయ్యారు. నడివీదిలో జీవనం సాగించాల్సి వచ్చింది. గృహాన్ని మంజూరు చేసి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**– ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్**



**దేవనకొండ, జూలై12, ప్రభాతవార్త;** రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి చేస్తూ సుపరిపాలన అందించడమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని మాచాపురం, ఈదులదేవరబండ, కరివేముల గ్రామాల్లో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయా గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కూడా సీసీ రోడ్లు, డ్రెయినేజీలతో పాటు పలు సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన పింఛన్ల రెట్టింపు తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ హామీలను నెరవేర్చడంతోపాటు త్వరలో అన్నదాత సుఖీభవ మహిళలకు ఉచిత బస్సు పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఈదులదేవరబండ సుభాన్, బడిగింజల రంగన్న, ఆకుల వీరేష్, సిద్ధ, బడేసా, వీరేష్, నాగేశ్వరరావు, రుద్ర, మహేష్, సతీష్, సుధాకర్, నగేష్, చిన్నరాముడు, మస్తాన్, చాంద్‌బాషా పాల్గొన్నారు.